## ఘనంగా హనుమాన్ ప్రతిష్ఠాపన మహోత్సవాలు



పూజలు చేస్తున్న వేద బ్రాహ్మణులు

రామాయంపేట, డిసెంబర్ 27 : పట్టణంలోని హనుమాన్ ప్రతిష్ఠాపనమహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణ శివారు మెదక్ రోడ్‌లోని హనుమాన్ ఆలయంలో యంత్ర ప్రతిష్ఠ, యజ్ఞ హోమాలను వేద బ్రాహ్మణులు నిర్వహిస్తున్నారు. బుధవారం గురుస్వామి బక్కన్నగారి లాలాగౌడ్ అధ్వర్యంలో హనుమాన్ మాలధారులు ప్రతిష్ఠాపన మహోత్సవాలకు పెద్ద ఎత్తున హాజరై యజ్ఞహోమాలు చేశారు. స్వామివారి సన్నిధిలో ఉదయం నుంచి యాగశాల, అగ్నిప్రతిష్ఠ, ద్వారతోరణ, ధ్వజకుంభ ఆరాధనలు, మూర్తి కుంభ, ఉపకుంభ, దేవతాహ్వానం, అభిషేకం, నిత్యపూర్ణాహుతి, పంచామృతాభిషేకం అనంతరం గురుస్వామి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

## తపస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



జిల్లా విద్యాధికారి కార్యాలయంలో బుధవారం తపస్ ఉపాధ్యాయ సంఘం 2024 సంవత్సర క్యాలెండర్, డైరీని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకుడు సుధాకర్‌రెడ్డి, రామారావు, వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**-మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 27**

## ఛలో పార్లమెంట్ కరపత్రాల ఆవిష్కరణ



నర్సాపూర్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నర్సాపూర్, డిసెంబర్ 27 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సంతోశ్ ఆధ్వర్యంలో ఛలో పార్లమెంట్ కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్య, ఉపాధి కల్పన కోసం జనవరి 12న చలో పార్లమెంట్ కార్యక్రమానికి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కమిటీలు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. ఎస్‌ఎఫ్‌ఐ నర్సాపూర్ డివిజన్ నాయకులు మహేందర్, రవి, కిరణ్, రాజు, బాలరాజు, నితీశ్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు జీవనభృతి ఇవ్వాలి



డీఆర్వో పద్మశ్రీకి వినతి పత్రం అందజేస్తున్న వీరేశం, ఆటో యూనియన్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 27 : ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితబస్సు పథకం ప్రవేశ పెట్టడంతో రోడ్డునపడ్డామని, ఆటో కార్మికులకు నెలకు రూ.15 వేల జీవన భృతి చెల్లించాలని బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో డీఆర్వో పద్మశ్రీకి ఆటోయూనియన్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట ఆటోయూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్సింహులు, బాల్‌రాజ్, భిక్షపతిగౌడ్, నేతలు ఉన్నారు.

# వైభవంగా మహా పడిపూజ

**ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**



పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



నర్సాపూర్ అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 27 : స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. మణికంఠ మందారం.. గురుస్వాములు బంగారం అంటూ కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ బుధవారం మెదక్‌లోని అయ్యప్ప దేవాలయంలో మండల మహాపడి పూజామహోత్సవం వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప భక్త సేవాసమాజం ఆధ్వర్యంలో కేరళ సంప్రదాయ పద్ధతిలో మహా పడిపూజ ఆలయ ప్రధాన అర్చకుడు వైద్య రాజుశర్మ, హరిదాస్ గురుస్వామి ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, గురు స్వాములు శ్రీకాంత్‌రెడ్డి, రమేశ్, కొండ శ్రీను, వెంకట నారాయణ, సత్యం, వీర్ కుమార్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

### అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు

నర్సాపూర్, డిసెంబర్ 27 : పట్టణంలో అయ్యప్పస్వామి దేవాలయంలో కమిటీ చైర్మన్, గురుస్వాములు అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో మహాపడిపూజ కన్నుల పండువగా నిర్వహించారు. మొదటగా నర్సాపూర్ పట్టణంలోని శివాలయం నుంచి అయ్యప్ప స్వామి ఆభరణాలను అయ్యప్ప స్వామి ఆలయం వద్దకు భారీ ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని పూజలు చేశారు. రమేశ్ గౌడ్, రాములు, నాగరాజు, దేవాగౌడ్, కరుణాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నరసింహాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అయ్యప్పలు పాల్గొన్నారు.

### రామాయంపేటలో..

రామాయంపేట, డిసెంబర్ 27 : పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో దొడ్డ రాకేశ్ ఆధ్వర్యంలో మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గురుస్వామి పల్లె జితేందర్‌గౌడ్, మర్కు నగేశ్, బొద్దుల సాగర్, మద్దెల స్వామి, సాయి తదతర స్వాములు పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గురుస్వామి మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ప్రారంభించారు.



రామాయంపేట అయ్యప్ప స్వామి దేవాలయంలో మహాపడిపూజలో గురుస్వామి పల్లె జితేందర్‌గౌడ్

# నేటి నుంచి 'ప్రజాపాలన' సభలు



ప్రజాపాలన సమావేశానికి హాజరైన ప్రభుత్వ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు

కొల్చారం, డిసెంబర్ 27 : ప్రజలకు పాలన చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కొల్చారం ఎంపీడీవో గణేశ్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6 వరకు ప్రతి గ్రామపంచాయతీల్లో సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తుందన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

### సద్వినియోగించుకోవాలి

నర్సాపూర్, డిసెంబర్ 27 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగించుకోవాలని ఎంపీపీ జ్యోతీసురేశ్ నాయక్ సూచించారు. నర్సాపూర్ మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్తా, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, మద్దూర్ సర్పంచ్ శివకుమార్ పాల్గొన్నారు.

### నిజాంపేటలో..

నిజాంపేట, డిసెంబర్ 27 : ఆరు గ్యారంటీల అమలుపై నేటి నుంచి గ్రామాల్లో నిర్వహించనున్న 'ప్రజాపాలన' సభలను సద్వినియోగించుకోవాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. బుధవారం నిజాంపేట విలేకరులతో మాట్లాడారు.

### రామాయంపేటలో..

రామాయంపేట, డిసెంబర్ 27 : పట్టణంలోని వార్డుల వారీగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనను విజయవంతం చేయాలని కమిషనర్ ఉమాదేవి, పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. రామాయంపేట పురపాలికలో ప్రజాపాలనపై సమీక్ష ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలిచ్చారు. వ్యవసాయశాఖ అధికారి రాజ్ నారాయణ, మేనేజర్ శ్రీనివాస్, వైద్యురాలు హరిప్రియ, వైస్‌చైర్‌పర్సన్ పుట్టి విజయలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

రేగోడ్, డిసెంబర్ 27: మండలంలోని లింగంపల్లిలో గురువారం కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ ఉంటుందని ఆర్ఐ ఫిరోజ్ ఓ ప్రకటనలో తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొని, లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నారు.

## పాఠశాల తనిఖీ

మెదక్ అర్బన్, డిసెంబర్ 27 : హవేళీఘనపూర్ మండల పరిధిలోని ఎంపీయూపీఎస్ తిమ్మాయిపల్లి పాఠశాలను మండల విద్యాధికారి నీలకంఠం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 6,7,8 తరగతుల్లో ఉన్నతి కార్యక్రమం బోధన అమలవుతుందా, అని ఆరాతీశారు. అక్షయ పాత్ర ద్వారా అమలు అవుతున్న మధ్యాహ్న భోజనం, రికార్డులను పరిశీలించారు.

## మాజీ మంత్రి పరామర్శ..



వీరప్పను పరామర్శిస్తున్న మాజీ మంత్రి హరీశ్ రావు

టేక్మాల్, డిసెంబర్ 27 : మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు భక్తుల వీరప్ప తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి,రైల్వే బోర్డు సభ్యులు కాశీనాథ్,రాష్ట్ర నాయకుడు గాలి అనిల్ కుమార్,భిక్షపతి,ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీటీసీ బాలయ్య, ఎంపీపీ చింత స్వప్నారవి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఉన్నారు.

### ద్వాదశ దినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి

పాపన్నపేట, డిసెంబర్ 27 : మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మామ జాజి రెడ్డి ఇటీవల మృతి చెందగా, మండల పరిధిలోని యూసుఫ్ పేటలో ద్వాదశ దినకర్మ బుధవారం నిర్వహించారు. మాజీమంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరిసుభాశ్ రెడ్డి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. వారి వెంట జడ్పీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, బాలకృష్ణ, చంద్రాగౌడ్ ఉన్నారు.

## అచ్చంపేట్‌లో దళితులపై దాడి

**దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : దళిత సంఘ నాయకులు**

నర్సాపూర్, డిసెంబర్ 27 : దళితులపై ఉద్దేశ పూర్వకంగా దాడి చేసి గాయపరిచిన దుండగులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వివిధ దళిత సంఘాల నాయకులు బుధవారం ఎస్సై శివ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని అచ్చంపేట్‌లో పోచమ్మ జాతర జరుగుతున్న క్రమంలో మంగళవారం గ్రామంలోని దళితులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద డీజే సౌండ్స్‌తో కొంత మంది ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తులు కులం పేరుతో దుర్భాషలాడుతూ దాడికి దిగారని దళితలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట్ గ్రామాన్ని పోలీసులు సందర్శించారు. దళిత సంఘ నాయకులు సంజీతవులు, నాగరాజు, భిక్షపతి, నరేశ్, రాంచందర్, రమేశ్, ఆంజనేయులు, ప్రభాకర్, శ్రీకాంత్, నర్సింహులు, మధు, శ్రీనివాస్ ఉన్నారు.